ద్రావిడ విశ్వవిద్యాలయంలో ప్రచురణల కేంద్రం సహాయ సంచాలకులు డా.పి.మురళీకృష్ణారెడ్డి సదస్సు సంచాలకులుగా వ్యవహరించిన "సమకాలీన భారతదేశపు ఆంగ్ల సాహిత్యం: తీరుతెన్నులు" అన్న అంశంపై రెండు రోజుల యు.జి.సి జాతీయ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వర్శిటీ ఎమెనో భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు మాట్లాడుతూ... వైవిధ్యభరితమైన ఇంగ్లీషు సాహిత్యమును గురించి తెలుసుకోవడానికి ఈ సదస్సు చక్కగా ఉపయోగపడుతుందన్నారు. వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు మాట్లాడుతూ... స్వాతంత్ర్యానంతరం పరిస్థితులు ఇంగ్లీషు సాహిత్యంను ప్రభావితం చేశాయన్నారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు ఆచార్య ఓబులరెడ్డి గారు మాట్లాడుతూ... ఏ సాహిత్యమైనా సమకాలీనమై, సమాజానికి ఉపయోగపడే మంచి రచనలు చేయాలన్నారు. కీలకోపన్యాసం ఆచార్య వివియన్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... సాహిత్యము పరిణాత్మకమై ఉండాలన్నారు. సమకాలీన విషయాలపై ఇప్పటి వరకు ఇంగ్లీషులో చక్కని రచనలు వచ్చాయన్నారు. సాల్మన్ రష్దీ, అనితా దేశాయ్, అబ్దుల్ కలామ్ లాంటి వారి రచనలు అందరికీ చక్కగా ఉపయోగపడేవన్నారు. ఇంగ్లీషు సాహిత్యంపై పూర్తి వివరణాత్మక ఉపన్యాసం ఇచ్చారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ RUSA జాయింట్ సెక్రటరీ మరియు రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.శ్రీకంఠనాథరెడ్డి మాట్లాడుతూ... సంస్కృతి దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని, సంస్కృతిని తెలియజేయడానికి రచనల అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విశ్వవిద్యాలయాల్లో జరిగే పరిశోధనలు సమకాలీనమైన, సమాజ అభివృద్ధికి తోడ్పడే విధంగా, విభిన్న కోణాలలో, విభిన్న దృక్పథాలు కలిగి వుండాలని కోరారు. ద్రావిడ సంస్కృతికి, ద్రావిడ భాషలకు నిలయమైన ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఆంగ్ల భాషా సాహిత్యం తీరు తెన్నులపై సదస్సు ఏర్పాటు చేయడం ప్రశంసించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి డీన్, అకడమిక్ ప్రొఫెసర్ ఆచార్య ఎస్.పెంచలయ్య, ఈసీ మెంబర్ ఆచార్య ఇనకకరతనం, డీన్ ఆచార్య నారాయణప్ప, ప్రచురణల కేంద్రం అధ్యాపకులు, ఆంగ్ల శాఖ అధ్యాపకులు, దేశంలో వివిధ రాష్ట్రాల విశ్వవిద్యాలయాల నుంచి విచ్చేసిన పరిశోధకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam, Andhra Pradesh
Centre for Publications
Welcomes you to
TWO-Day UGC National Seminar
Contemporary Indian English Literature
Trends and Movements
1-2 March 2017
Dr.P.Murali Krishna Reddy
Inauguration
Prof. E.Sathyanarayana
Prof.VVN Rajendra Prasad
Prof.P.Obula Reddy
Prof.G.Balasubramanian
Prof.B.Tirupati Rao
Valedictory Function
Prof.E.Sathyanarayana
Prof.T.Bharathi
Dr.R.Dyvadatham
Prof.S.Penchalaiah


Srinivasavanam, Kuppam, Andhra Pradesh
for Publications
Welcomes you to
Inauguration
Literature
Prof. E.Sathyanarayana